# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

బుధవారం 22 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 22, 2023

WARANGAL HANUMAKONDA

పేజీలు : 16
PAGES




డోర్నకల్ ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన అభివాదం చేస్తున్న అభ్యర్థి రెడ్యానాయక్

‘లంబాడాలు, ఆదివాసీలు, కోయలను దశాబ్దాలు పాలించిన కాంగ్రెస్ పట్టించుకోలేదు.. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక తండాలన్నింటినీ పంచాయతీలు చేసినం.. ప్రతి తండాకు రోడ్లు వేసినం.. వజ్రాయుధం లాంటి ఓటును మంచివాళ్లకు వేస్తే మంచి జరుగుతుంది.. లేదంటే ఐదేళ్లు ఏడ్వాల్సి వస్తుంది.. రైతుబంధు, 24గంటల కరెంటు కొనసాగాలంటే రెడ్యా నాయక్‌ను గెలిపించాలె’ అని సీఎం కేసీఆర్ కోరారు. బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి డీఎస్ రెడ్యా నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం మరిపెడలో నిర్వహించిన నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో వేలాది మంది ప్రజలనుద్దేశించి ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడారు. డోర్నకల్‌లో వంద పడకల ఆసుపత్రి, డిగ్రీ కాలేజీ, ఇంకా మిగిలిన పనులన్నీ చేయించే బాధ్యత తనదని, సీనియర్ నాయకుడైన రెడ్యానాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

- మహబూబాబాద్, నవంబర్ 21(నమస్తే తెలంగాణ)

సెంటర్ స్ప్రెడ్‌లో..

- వేలాది మంది రాకతో బీఆర్ఎస్ సభ గులాబీమయం
- మార్మోగిన ‘గులాబీల జెండలే..’ పాట
- సభికులను ఉర్రూతలూగించిన ఏపూరి, జానులిరీ గానం
- ఉత్సాహంగా స్టెప్పులేసిన మహిళలు, యువత
- కారు రావాలి.. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటూ మిన్నంటిన నినాదాలు
- డోర్నకల్ ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం

## మరిపెడ జనసంద్రం..



డోర్నకల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభతో మరిపెడ జనసంద్రమైంది. నియోజకవర్గ నలుమూలల నుంచి తరలివచ్చిన వేలాది మంది ప్రజలు, పార్టీ శ్రేణులు, జెండాలతో పట్టణమంతా గులాబీ వర్ణం పులుముకుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ రాక కోసం రెండు గంటల ముందే ర్యాలీగా చేరుకోవడంతో సభా ప్రాంగణం నిండిపోయింది. కళాకారులు ఏపూరి సోమన్న, యూట్యూబ్ స్టార్ జానులిరీ ఆటాపాట సభికులను ఉర్రూతలూగించింది. ‘రెడ్యాను మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఆయనకు మంచి హోదా కల్పిస్తా’నని కేసీఆర్ చెప్పిన సమయంలో కేరింతలు, చప్పట్లుతో ఆవరణంతా మార్మోగింది. ఈ సందర్భంగా ‘కారు రావాలి.. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి’ నినాదాలతో హోరెత్తగా, అంచనాకు మించి సభ విజయవంతమైంది.

- నర్సింహులపేట/కురవి/దంతాలపల్లి/మరిపెడ, నవంబర్ 21





# 24 గంటల కరెంటు ఉండాలంటే రెడ్యాను గెలిపించాలె

ఆయనను గెలిపిస్తే ఇంతకంటే మంచి హోదాలో ఉంటడు

**డోర్నకల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తాం**

### వజ్రాయుధం లాంటి ఓటును మంచివాళ్లకేస్తే మంచి జరుగుతుంది

- లేదంటే ఐదేళ్లు ఏడ్వాల్సి వస్తది.. లంబాడా, ఆదివాసీ, కోయలను కాంగ్రెస్ పట్టించుకోలేదు
- బీఆర్ఎస్ వచ్చాకే తండాలన్నింటినీ పంచాయతీలు చేసినం.. డోర్నకల్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్



డోర్నకల్ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చిన జనం



62వ డివిజన్‌లో ప్రచారంలో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

## ఉద్యమంలో, కష్టాల్లో ప్రతిపక్షాలు ఎక్కడ?

- అభివృద్ధిని చూసి పట్టం కట్టండి
- మరోసారి గెలిపిస్తే ఐదేళ్లు ప్రజా సేవ చేస్తా
- ప్రభుత్వ చీఫ్ విప్, బీఆర్ఎస్ పశ్చిమ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్
- హనుమకొండలోని పలు డివిజన్లలో ప్రచారం

3

## రైతులను మోసం చేసిందే కాంగ్రెస్



గీసుగొండ మండలం వంచనగిరిలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

- 24 గంటల కరెంటు ఇస్తున్న బీఆర్ఎస్‌ను గెలిపించుకుందాం
- హస్తం పార్టీ గ్యారెంటీలపై ప్రజలకు నమ్మకం లేదు
- కర్ణాటక ప్రజలను ఆ పార్టీ మోసం చేసింది
- ల్యాండ్ పూలింగ్ అపోహ వద్దు
- కాంగ్రెస్ వస్తే మళ్లీ గ్రామాల్లో గొడవలే..
- ఎన్నికల ప్రచారంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

3